# కానిస్టేబుల్ సస్పెన్షన్

## విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కారణం



**నిజాంసాగర్ జూన్ 4 ప్రజా జ్యోతి** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాడని నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మోహన్ సింగ్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం సస్పెండ్ చేశారు. కానిస్టేబుల్ విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కాకుండా నైతికంగా ప్రవర్తించాడని తన దృష్టికి రావడంతో బుధవారం కానిస్టేబుల్ మోహన్ సింగ్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కాగా కామారెడ్డి జిల్లా ఎస్పీ ఇప్పటివరకు ఆరుగురు పోలీసులపై సస్పెన్స్ వేటు వేశారు. సస్పెండ్ వేటు వేసిన వారిలో ఇద్దరు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డులు ఉన్నారు. పోలీస్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఈ సందర్భంగా హెచ్చరించారు.




గురువారం । 5 । జూన్ । 2025 పేజీలు 4



# వార్షిక ప్రణాళిక 8,204.51 కోట్లు



3

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4. 8204.51 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ విడుదల చేశారు. వాటిలో ప్రాధాన్యత రంగానికి 6993.58 కోట్లు, ప్రాధాన్యతర రంగాలకు 1210.93 కోట్ల రూపాయల కేటాయించారు. 5666.20 కోట్ల రూపాయలతో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారు.






# నాట్య మయూరి విభశ్రీ

## కూచిపూడి నృత్య కళాకారిణికి కలెక్టర్ అభినందనలు

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 4 : ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా చిలకలూరి పేట కళా నిలయం లో జరిగిన 40 వ జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ సంగీత నాట్య కళారూపాల పోటీలలో పాల్గొని 10 సం,, వయసు లోపు కూచిపూడి నృత్య విభాగం లో " తరంగం " నృత్య ప్రదర్శన కు గాను "ప్రత్యేక జ్యూరీ నాట్య మయూరి అవార్డ్ " ఇందూరి జిల్లా వాసి అయిన తేలి విభ శ్రీ సొంతం చేసుకుంది. నగరం లోని శ్రీ కరణం శ్రీనివాస్ గారి నాట్య తరంగిణి కళాశాల లో ప్రత్యేక నృత్యం అభ్యసించింది. తరంగం - ప్లేటు పై నిలబడి తల పై చెంబు తో " కృష్ణం కలయ సఖి " నృత్యాన్ని చేస్తూ ప్రేక్షకులను అబ్బుర పరుస్తూ కళా నిలయం - చిలకలూరిపేట లో ప్రశంసలు పొందినది. చిన్నారి విభా శ్రీ ఇటు శాస్త్రీయ నృత్యాన్నీ మరియు పాశ్చాత్య నృత్యాన్నీ రెండు కళ ల్ని ప్రోత్స హిస్తున్న తల్లి దండ్రులైనా (విజయ్ కుమార్ - ప్రసన్న ) కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రత్యేక అభినందనలు తెలిపినారు.



## “ఆర్మూర్ గాంధీ” అబుల్ హసన్‌కు సత్కారం

**నిజామాబాద్, జూన్ 4:** ఆర్మూర్‌కు చెందిన ప్రముఖ ప్రజాసేవకుడు అబుల్ హసన్ అలియాస్ ఆర్మూర్ గాంధీ కు నిజామాబాద్‌లోని పూలాంగ్ ప్రాంతంలోని అల్మాస్ గెస్ట్ హౌస్‌లో హెల్ప్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాప్యాన్ని లెక్క చేయకుండా ప్రజా సంక్షేమం కొరకు కృషి చేస్తుండడం పట్ల ప్రజలు ఆయన ను ఆర్మూర్ గాంధీ గా పిలుస్తారు. కరోనా విపత్తు సమయంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని వక్తలు అన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మోహమ్మద్ నదీం అహ్మద్ మాట్లాడుతూ“ఈ వయస్సులోనూ సామాజిక సేవలో కొనసాగుతున్న అబుల్ హసన్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గంగాజమున తేజజీబను పాటిస్తూ మతసామరస్యానికి శ్రమిస్తున్న ఈ సేవా యోధుని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గౌరవించాలి” అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్, ‘ఫిక్రె జమోహూర్’ ఎడిటర్ సయ్యద్ ఉస్మాన్ అలీ మాట్లాడుతూ“అబుల్ హసన్ నిజంగా ఆర్మూర్ గాంధీ అనే బిరుదుకు అర్హులు. ఆయన నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు. ప్రజలలో విశేష గౌరవం పొందారు. అలాంటి వారు సమాజానికి గొప్ప సంపద” అని ప్రశంసించారు. కార్యక్రమంలో సొసైటీకి చెందిన ఇతర సభ్యులు సయ్యద్ నదీం, బాబర్ ఖురేషీ, షాహిద్ ఖురేషీ, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆవుల అకమ్ర రవాణాను నియంత్రించాలని వినతి

**రెంజల్, జూన్ 04(ప్రజాజ్యోతి):**
ఆవుల రవాణాను నియంత్రించాలని రెంజల్ మండల బిజెపి అధ్యక్షులు యోగేష్ ఆధ్వర్యంలో ఎస్సై చంద్రమోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు యోగేష్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవుల రవాణా సాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోవుల రవాణా జరగకుండా పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేసి గోవుల రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి గోవుల రవాణా జరుగుతున్నాయని చెక్ పోస్ట్ ల వద్ద పోలీస్ సిబ్బంది పికెట్లను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, మాజీ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపికృష్ణ, ప్రసాద్, యోగేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిని సన్మానించిన గడుగు

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 4:** నిజామాబాద్ జిల్లా పలు ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ ను తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు అంశాలపై, రాజకీయాలపై చర్చించారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. వీరితో పాటు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు గారు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం




**ప్రజాజ్యోతి ప్రత్యేకం, జూన్ 4 :** బీజేపీ జిల్లా కార్యాలయంలో “వికసిత్ భారత్ – అమృత కాలం” పేరిట కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల సేవా సూపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అద్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, “గత 11 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి ఇవే మా లక్ష్యాలు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి” అన్నారు. ప్రతిపక్షాలు ప్రస్తుతం ఆపరేషన్ సిందూరు వంటి అంశాల ద్వారా ప్రధాని మోదీ గారిపై అభాసుపాల చేయాలనే కుట్రలు చేస్తున్నాయి. ప్రజలు మోదీ గారిని విశ్వసిస్తున్నారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలని తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుంది. కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పాలి, అవగాహన కల్పించాలి. ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు. “ఈరోజు మీరు పార్టీ కోసం కష్టపడితే, రేపు మీరు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశముంటుంది. గెలుపు మనదే కావాలంటే ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాలి. ప్రతి ఓటును బీజేపీకి రప్పించాలి. ఇది పార్టీని బలోపేతం చేయడమే కాదు, దేశాన్ని బలోపేతం చేయడమూ” అన్నారు. ఈ కార్యశాలలో కార్యక్రమా కన్వీనర్ పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ రామచందర్, కలిగొట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సుధాకర్ చారి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, జిల్లా, మండల, కోడూరు నాగరాజ్,బూత్ స్థాయి నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## ఘనంగా సీతారామచంద్ర స్వామి విగ్రహాల ఊరేగింపు

**ప్రజాజ్యోతి , ప్రత్యేకం జూన్ 4 :** రెంజల్ మండలంకేంద్రం లోని సాటాపూర్ గ్రామంలో రాములవారి నూతన మందిర నిర్మాణం పూర్తి అయినా సందర్బంగా రాములవారి మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు సీతారాముల వారి విగ్రహాలను గ్రామంలో భాజ భజంత్రులు, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా సీతారాములు మరియు ఆంజనేయస్వామి విగ్రహా మూర్తులను అంగరంగ వైభవంగా ఊరేగించారు. సీతారాముల వారి విగ్రహాల ఊరేగింపు సందర్భముగా గ్రామ మహిళలు హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. పూజలు నిర్వహించారు.రాముల వారి ఆశీస్సులు పొందారు. ఊరేగింపు అనంతరం సీతారాముల విగ్రహమూర్తులను ఆలయానికి చేర్చి వేద పండితులతో హెూమం, యజ్ఞాలు నిర్వహించారు. సీతారామచంద్రస్వామి మరియు ఆంజనేయస్వామి విగ్రహమూర్తులకు జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. నేడు గురువారం సీతా రాముల వారు మరియు ఆంజనేయస్వామి విగ్రహ మూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు గణపతి గౌరీ పూజ, మండప ఆహ్వాహిత దేవక పూజ, నిత్య హెూమం, స్వర్ణతో భద్ర పూజ, వాస్తు పూజ, క్షేత్ర పాలక పూజ, ధాన్య దివాసం చెయ్యిద్ది, వాసం పుష్పాదివాసం, ఫలాదివాసం, మంత్రపుష్పము, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని కమిటీ వారు వెల్లడించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృప కటక్షాలకు పాత్రులు కాగలరని కోరారు. మూడు రోజులపాటు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.



# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాజ్యోతి,ప్రత్యేకం జూన్ 4 మండలంలోని నల్లూర్ గ్రామంలో బుధవారం రోజు రెవిన్యూ సదస్సు కొనసాగింది. సదస్సును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. రెవిన్యూ సిబ్బంది ఏ విధంగా రైతుల వివరాలు (రిజిస్ట్రేషన్) ఆన్ లైన్ ప్రక్రియను,హెల్ప్ డెస్క్, రైతుల దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ లను పరిశీలించారు. రైతుల ద్వారా వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్, తహశీల్దార్ ముంతాజొద్దీన్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వార్షిక ప్రణాళిక రూ. 8204.51 కోట్లు

## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4.** బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అధ్యక్షతన డిసిసి/డి ఎల్ ఆర్ సి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకులవారీగా, వివిధ సంక్షేమ శాఖల వారీగా స్వయం ఉపాధి, ఎస్ హెచ్ జి , వ్యవసాయ తదితర రుణాల లక్ష్యాలు, వాటి ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలు, విద్య రుణాలు, బ్యాంకు లింకేజీ మహిళా రుణాలు, శ్రీనిధి రుణాలు, స్వయం ఉపాధి రుణాలను సకాలంలో మంజూరు చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకర్లు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. డిఆర్డిఏ వారు మహిళా స్వయం సహాయక సంఘాల రుణాల లక్ష్యాలను సకాలంలో సాధిస్తూ, స్వయం సహాయక సంఘాల నుండి రుణ బకాయిలను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. యువకులకు, లబ్ధిదారులకు, నిరుద్యోగులకు జిల్లా పారిశ్రామిక కేంద్రం ద్వారా అందజేసే రుణాల వివరాలపై అవగాహన కల్పిస్తూ వివిధ బ్యాంకులలో పెండింగ్ లో ఉన్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా బ్యాంకార్లతో సమన్వయం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా 8204.51 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. వాటిలో ప్రాధాన్యత రంగానికి 6993.58 కోట్లు, ప్రాధాన్యతర రంగాలకు 1210.93 కోట్ల రూపాయల కేటాయించారు. 5666.20 కోట్ల రూపాయలతో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎల్డియం చంద్రశేఖర్, డిడిఎం నాబార్డ్ ప్రవీణ్, ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్, డిఆర్డిఏ ఏపిడి మురళీకృష్ణ, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.





# భిక్షాటన కోసం రెండేళ్ల బాలుడి కిడ్నాప్

## మూడు గంటల్లోనే ఛేదించిన పోలీసులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4.** భిక్షాటన చేసేందుకు రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన ఓ జంట చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది. కిడ్నాప్? ఘటన కామారెడ్డి పట్టణంలో బుధవారం చోటుచేసుకోగా పోలీసులు మూడు గంటల్లో కేసును ఛేదించారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. భిక్కనూరుకు చెందిన మక్కాల అనే వ్యక్తి భార్యా పిల్లలతో కామారెడ్డిలో భిక్షాటన చేస్తుంటాడు. రోజూ మాదిరిగానే మంగళవారం భిక్షాటన అనంతరం రాత్రి సిరిసిల్ల రోడ్డులో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద నిద్రించారు. అర్ధరాత్రి లేచి చూసేసరికి తమ కుమారుడు హర్షిత్ కనిపించకపోయేసరికి బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్పీ ఆధ్వర్యంలో సీఐ, ఎస్సైలు మూడు బృందాలుగా సీసీ కెమెరాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. ఓ జంట బాబును ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు వారిని కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద బాబుతో భిక్షాటన చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కిడ్నాప్ చేసిన జంట దోమకొండకు చెందిన పల్లపు రాజు, పల్లపు శారదగా పోలీసులు గుర్తించారు. అనంతరం వారిని అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. మూడు గంటల్లో బాబు కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను ఏఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఎస్సై శ్రీరాం, సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యం చేసిన సొసైటీ ఇన్‌చార్జి అధికారులు

**బాల్కొండ ఆర్ సి జూన్ 4 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బడా భీంగల్ గ్రామానికి చెందిన కూన శ్రీనివాస్ తండ్రి బాబన్న, తేప్ప గంగు భర్త తెప్ప గంగారాంఅనే ఇద్దరు రైతులు ధాన్యం విక్రయంలో తీవ్ర అవమానాన్ని ఎదుర్కొన్నట్టు ఆరోపిస్తున్నారు. భీంగల్ సొసైటీ పరిధిలో పనిచేస్తున్న నేల్ల రంజిత్ అనే వ్యక్తి తమ పంటను కాంట వేయకుండా నిర్లక్ష్యం చేయడంతో పాటు గ్రామంలో తమ పరువును దెబ్బతీస్తూ ప్రవర్తిస్తున్నాడని వారు మండిపడుతున్నారు. రైతుల వివరాల ప్రకారం, వారు ఇతరులతో పాటు తమ వరి కోసి ఎండబెట్టి సొసైటీ వద్ద కాంటకు సిద్ధంగా ఉంచినప్పటికీ, వారి పక్కనే ఉన్న ధాన్యాన్ని కాంట వేసి, తమదానిని పట్టించుకోలేదని వాపోయారు. లేబర్ లేరు అనే సాకుతో సొసైటీ ఇన్‌ఛార్జ్ వాళ్లను నిర్లక్ష్యం చేశాడని తెలిపారు. పైగా, తమ ధాన్యం కాంట వేయాలంటే ?20,000 ఇవ్వాలని, అదనంగా ప్రతి క్వింటాలుకు ?10 చొప్పున డబ్బు అడిగినట్టు చెప్పారు. రైతులు లేబర్‌ను స్వయంగా తెచ్చుకోవడానికి ముందుకొచ్చినా, కాంట వేశారు. కానీ, బస్తాల సమస్య చూపిస్తూ లారీ పంపక నిర్లక్ష్యం చేశాడని ఆరోపిస్తున్నారు. వారు బెజ్జోర గ్రామం నుండి పాత బస్తాలు తెచ్చినప్పటికీ, లారీ ఎప్పుడు వస్తుందో చెప్పకుండా గడిపేశారని చెప్పారు. నాలుగు రోజులు కష్టపడి తాటి పత్రాలతో ధాన్యాన్ని కాపాడినా, వర్షం సమయంలో నానబెట్టకుండా చూసుకున్నా, అప్పటికీ సొసైటీ అధికారుల నుంచి సరైన స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల తర్వాత కాంట వేసినా, ధాన్యాన్ని అమ్మిన డబ్బులు ఇప్పించకుండా, తమ జీవితాలతో ఆటలాడుతున్నట్టు బాధితులు వాపోతున్నారు. తమ ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జరుగుతున్న ఇబ్బందులపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరగాలని బాధితులు కోరుతున్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారం అందజేత

## అంగన్వాడీ టీచర్ ప్రవీణ

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 04** పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీ టీచర్ ప్రవీణ అందజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ ప్రవీణ మాట్లాడుతూ... గర్భిణీలకు బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భిణీలు ప్రతి రోజు గుడ్డు తినాలని సూచించారు. పిల్లలకు ఎత్తు, బరువు కొలతలను ఆన్లైన్లో పొందుపరిచారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోషక విలువలు కలిగినటువంటి బాలామృతం, గుడ్లు, పాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## జుక్కల్ తహసిల్దార్ కు యాక్సిడెంట్



**ఇద్దరికి గాయాలు**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 04** పెద్ద కొడపగల్ మండలంలోనీ అంజనీ గేటు వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జుక్కల్ మండలం తహసీల్దార్ మహేందర్ కుమార్ పిట్లం నుంచి తన కారులో జుక్కల్ కు వెళ్తున్న క్రమంలో పెద్ద కొడపగల్ మండలం అంజనీ గేటు వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం లారీ కారును బలంగా ఢీ కొట్టింది.దీంతో కారులో ఉన్న జుక్కల్ తహసీల్దార్ మహేందర్ కుమార్ , డీసీఎం లారీ డ్రైవర్ ఖలీద్ లకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంచి చికిత్స అందించడానికి మహేందర్ కుమార్ ను హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

# పశువుల అక్రమ రవాణాపై నిఘా

**ఏడు చెక్‌పోస్టుల ఏర్పాటు**
**24 గంటలు నిరంతర పర్యవేక్షణ**
**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4.** పశువుల అక్రమ రవాణాలను నియంత్రించేందుకు చెక్ పోస్టులను బుధవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు

**పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ..**

చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలి.. కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘన్పూర్ చెక్‌పోస్ట్, భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్‌ప్లాజా,బస్వాపూర్ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో మొత్తం ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, వీటిలో 24 గంటలు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ, వాహనాల ఎంట్రీ రికార్డుల పరిశీలనను స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి తగిన సూచనలు చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పశువుల రవాణా విషయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# వాణిజ్య పంటల సాగు... లాభాలు బాగు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో దళిత రైతు వాణిజ్య పంటలను సాగుచేస్తూ అధిక లాభాలను పొందుతున్నాడు. ఈ విషయమై ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ అనుముల రాజయ్య బీసీ నాయకులు సాయ గౌడ్ తన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించాలని రైతు రాజు కోరారు.ఆయన కోరిక మేరకు బుధవారం ఉదయం వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి రైతు చేస్తున్న కృషిని అభినందించారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడ్ని నిజం చేసిన రైతును చూసి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగా కార్యకర్తగా దీర్ఘకాలిక పంటలను సాగు చేస్తూ లాభాలు రాక నిత్యం అనేక బాధలతో రాజు కాలం వెళ్లదీసేవాడు. అయితే కెసిఆర్ ప్రకటనకు స్ఫూర్తి పొందిన రాజు 90 శాతం సబ్సిడీపై పాలీ హౌస్ పొంది తన పంట చేన్లో నిర్మించుకున్నాడు. ఆనాటి నుండి వాణిజ్య పంటలను సాగు చేయడం ప్రారంభించారు. పాలీ హౌస్ కాకుండా తనకున్న ఎనిమిది ఎకరాల పంట పొలాల్లో ఇతర పంటలను సాగు చేయడం మానేసి వాణిజ్య పంటలైన టమాట సాగుచేసి అధిక లాభాలను పొందుతున్నానని తెలిపాడు.ఆయన వ్యవసాయం చేయడమే కాకుండా తనకు మిత్రులైన పలు గ్రామాల్లోని యువకులను కూడా ప్రోత్సహించి వాణిజ్య పంటలు సాగు చేయాలని ఒక మార్గదర్శక మారడం అభినందనీయమని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు అన్నారు.ఇప్పుడు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన టమాటా రాజు అని పేరు తెచ్చుకున్న యువకుడు జోరుగా పంటలు పండిస్తున్నారు. యువకులు వ్యవసాయని నమ్ముకొని వాణిజ పంటలు సాగు చేసి పలువురికి ఉపాధి కల్పించాలని రాజు ఈ సందర్భంగా తెలిపారు. తన వ్యవసాయ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులకు చూపించి ఏ విధంగా సాగు చేస్తున్న విధానాన్ని వివరించారు. మండలంలోని యువకులు వ్యవసాయం వైపు దృష్టి పెట్టి రాజును ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు కోరారు. ఏది ఏమైనా కెసిఆర్ స్ఫూర్తితో తెలంగాణలో వ్యవసాయ రంగమే పూర్తిగా మారిపోయింది అని యువకుడైన రైతు రాజు వివరించారు.

## రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు ఇలియాస్ కు సన్మానం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4.** కామారెడ్డి జిల్లా దోమకొండ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలబోయిన రమేష్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, అధ్యక్షులు అనంత రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులను కలిసి శాలువతో సన్మానం చేశారు. కార్యదర్శి శ్రీకాంత్, ఐరన్ నరసయ్య, సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి నర్సారెడ్డి, అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్, శంకర్ రెడ్డి, ఎల్లం కొండ అంజము, నాల%శీ% వెంకటేశం, నరేష్,నిమ్మ బాలరాజ్, రాజు, కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

